

గురునాథ వ్రత (పొంగలి) కల్పః

కామేశ్వరీ వ్రత కల్పశ్చ

సంకలనము

"పురోహిత సార్వభౌమ", "అధ్యాపక శిరోమణి"

ప్రొఫెసర్. మార్తి వెంకట్రామ శర్మ

శ్రీ వెంకటేశ్వర వేదిక్ యూనివర్సిటీ

తిరుపతి



శ్రీరాం

కెసాంప్రగడ పురోహిత్య రాజశేఖర శర్మ

గురునాథ వ్రత (పొంగలి) కల్పః
కామేశ్వరీ వ్రత కల్పశ్చ

సంకలనము

"పురోహిత సార్వభౌమ", "అధ్యాపక శిరోమణి"

ప్రొఫెసర్ : మార్తి వేంకట్రామ శర్మ

శ్రీవేంకటేశ్వర వేదిక్ యూనివర్శిటీ - తిరుపతి

ప్రకాశకులు:

శ్రీనివాస గ్రన్థమాల 7-96-దమ్మాయిగూడా,

హైదరాబాదు-86



గురునాథ వ్రత కల్పః (గురునాథ పొంగలి)

పూజా కల్పః

పత్న్యా సహ ఆచమ్య......ఏవం ప్రీత్యర్థం, శ్రీమతః.... గోత్రస్య.....నామధేయస్య మమ ధర్మపత్నీ సమేతస్య సకుటుంబస్య ఆయురభి వృద్ధ్యర్థం మమ ఇహజన్మని గురునాథ అనుగ్రహ సిద్ధి ద్వారా సర్వాపచ్ఛాంతి పూర్వక దీర్ఘాయుః పుత్ర పౌత్ర ధన ధాన్యాది ఐశ్వర్యాభి వృద్ధ్యర్థం, శ్రీ అంకమాంబా సమేత గురునాథ దేవతా ప్రసాదేన మమ వంశే సకల శుభ పరంపరా ప్రాప్త్యర్థం, మమ కుల దేవతా రూప గురునాథ ప్రీతయే హవిష్పచన పూర్వక సద్యోజాత, పురుషసూక్త విధానేన యథాశక్తి ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే.

ఆదౌ నిర్విఘ్నేన పరిసమాప్త్యర్థ్యం శ్రీ మహాగణాధిపతి పూజాం కరిష్యే కృత్వా, తతః, పీఠే, అశ్వత్థ పర్ణే, చక్ర, త్రిశూలా దీని (భస్మ, యజ్ఞోపవీత, తన్నిర్మాణ సాధనాదీని) సంస్థాప్య. (పీఠపూజా, ప్రాణప్రతిష్ఠ, కామేశ్వరీపూజలో కలవు.) పీఠ పూజాం కృత్వా। ఆవాహయేత్

ఓం నమశ్శంభవేచ మయో భవేచ నమశ్శంకరాయచ మయస్కరాయచ నమశ్శివాయచ శివతరాయచ॥

ఇదం విష్ణుర్ విచక్రమే త్రేధా నిదధే పదం. సమూఢమస్య పాగ్ంసురే.

ఓం హరిహర పుత్రాయార్థలాభాయ పుత్ర లాభాయశత్రునాశనాయ మదగజ తురంగ వాహనాయ ధర్మశాస్త్రే సర్వజన మాకర్షయాకర్షయ వౌషణ్ణమ స్స్వాహా॥

శ్రీఅంకమాంబా సమేత గురునాథ దేవతా మావాహయామి స్థాపయామి పూజయామీత్యావాహ్య, (ప్రాణప్రతిష్ఠ, కామేశ్వరీపూజలో కలదు.) ప్రాణ ప్రతిష్ఠాం కృత్వా, కించిన్నివేద్య,తతో హవిష్పచన మారభేత్॥

శ్లో॥ క్షీరార్ణవ సముద్భూతే కామధేనో! ముని ప్రియే। ప్రదాతుం
గురవే హవ్యం దేహి క్షీరాణి కామదే॥ ఇతిగాం సంప్రార్థ్య,



క్షీరాణ్యభిమంత్ర్య।

గృహమధ్యే ఉల్లేఖన పూర్వకం అగ్నిం
ప్రతిష్ఠాప్య, అలంకరణాం తం కృత్వా
ఇత్థం అగ్నిం ధ్యాత్వా హవిష్పాత్రం
సక్షీరం అగ్నౌ నిదధ్యాత్।

శ్లో॥ హుతాశన!ప్రాగుచ్ఛిక్త పయఃపూర్ణా చరు స్స్వయా।
గురునాథ స్యాద్య హవ్యం పచ్యతాం నవతండులైః॥

ఈ శ్లోకముతో అగ్నిని ప్రార్థించి పాలు పోసిన పాత్రను పొయ్యిపై నుంచి పాలు పొంగు వచ్చునంత వరకు జాగరూకులై నమక, చమక, పురుషసూక్తములు పఠించవలెను. పాలు పొంగిన పిమ్మట సిద్ధముగా కడిగి ఉంచుకొనిన బియ్యమును ఒక్కొక్కరు చొప్పున జ్ఞాతులందరూ, ఉపనయనము ఐన వారు కూడా హవిష్పాత్రలో నుంచవలెను. జ్ఞాతులెవరైనా రాని యెడల వారి పేర్లు చెప్పి బియ్యము పాయస భాండమందుంచవలెను.

బియ్యముపోసిన పిమ్మట జ్ఞాతులెవరైనా హవిస్సును కలుపుతూ ఉండి ఉడికిన పిమ్మట బెల్లము నెయ్యి వేయవలెను. ఈ పచనము జరిగేలోపుగా స్వామివార్కి యజమానులు పూజచేయవలెను. వేంకటేశ్వర పొంగలి గూడా ఉన్నచో దానిని గూడా పచనము చేయుచూ, ఒకదానిలోని పదార్థము మరొక గిన్నెకు తగలకుండా రెండు గిన్నెలలో వేరు వేరు గరిటలతో కలుపుతూ పచనము చేయవలెను.

ధ్యానమ్

శివకేశవ సంభూతం చతుర్బాహుం
త్రిలోచనమ్। త్రిశూలఖడ్గడమరు
చక్రాద్యాయుధ ధారిణమ్॥
గురునాథ మహం ధ్యాయే సర్వకామ వర ప్రదమ్।



శ్లో॥ భూతనాథ సదానంద సర్వభూత దయాపర।
రక్షరక్ష మహాబాహో శాస్త్రేతుభ్యం నమో నమః ॥

మం 1. అన్తః ప్రవిష్ట శ్శాస్తా జనానామ్।
ఏకస్సన్ బహుధా విచారః।
శతగ్ం శుక్రాణి యత్రైకం భవన్తి।
సర్వే వేదా యత్రైకం భవన్తి ।
సర్వే హోతారో యత్రైకం భవన్తి ।
సమాన సీన ఆత్మాజనానామ్ ।

మం అన్తః ప్రవిష్ట శ్శాస్తా జనానాగ్ం
సర్వాత్మా। సర్వాః ప్రజాః యత్రైకం
భవంతి। చతుర్ హోతారో యత్రసంప
దం గచ్ఛంతి దేవైః। సమాన సీన
ఆత్మా జనానామ్

శ్రీఅంకమాంబా సమేత గురునాథ స్వామినేనమః ధ్యాయామి

సద్యోజాతం ప్రపద్యామి – సహస్ర శీర్షా ....దశాంగులమ్।

శ్లో॥ అశ్వత్థ పత్ర శయ్యాయాం సంజాతం ప్రమథా ధిపమ్।
లోక సంరక్షణా సక్తం గురు మావాహ యామ్యహమ్ ॥

అంకమాంబా సమేత గురునాథస్వామినే నమః ఆవాహనం సమర్పయామి

2. ఓంసద్యోజాతాయ వైన మోనమః

పురుష ఏవేదగ్ం.......న్నేనాతిరోహతి ॥

శ్లో॥ సువర్ణ చిత్రితం పీఠం నవరత్న సమన్వితమ్।
సింహాసనం ప్రదాస్యామి సంవిశధ్వ మిహప్రభో॥

శ్రీ......స్వామినేనమః నవరత్న సింహాసనం సమర్పయామి

3. ఓం భవే భవేన। ఏతావానస్య.........అమృతం దివి ॥



శ్లో॥ సరోవరస మానీతం జలం కలశ సంస్థితమ్।

పాదయోర్గురునాథాహం అర్పయే!పావయస్వమామ్॥

శ్రీ......స్వామినేనమః పాద యోఃపాద్యం సమర్ప ...మి

4. అతిభవే భవస్వమామ్ । త్రిపాదూర్ధ్వ.... నశనే అభి॥

శ్లో॥ సువర్ణ కలశానీతం సుగంధ కుసుమాన్వితమ్॥

గురునాథ గృహాణార్ఘ్యం సర్వసంపత్ప్రదాయక॥

శ్రీ.............నమః హస్తయోరర్ఘ్యం సమర్పయామి

5. భవోద్భవాయ నమః । తస్మాద్విరాడ.............మథోపురః।

శ్లో॥ పవిత్ర ముదకం దివ్యం స్వర్ణపాత్ర స్థితం శుచి ॥

గృహాణాచ మనార్థాయ గురునాథ సుఖప్రద॥

శ్రీ............నమః ముఖే ఆచమనీయం సమర్పయామి

6. యత్పురుషేణ ....శ్శరద్ధవిః।

శ్లో॥ మధ్వాజ్యదధి సంయుక్తం స్వర్ణ పాత్రే ప్రతిష్ఠితమ్।

మధు పర్కం గృహాణత్వం ఈశపుత్ర నమోస్తుతే॥

శ్రీ.............నమః మధుపర్కం పరికల్పయామి

7. వామదేవాయనమః । సప్తాస్యాసన్................పురుషం పశుమ్।

శ్లో॥ పంచామృతైః పంచమంత్రైః దధి క్షీర ఘృతాదిభిః।

మధునాచ మహాబాహో స్నాపయే శంకరాత్మజ॥

అత్ర పంచామృత మంత్రైః స్నాపయిత్వా, తత శ్శుద్ధోదకేన మార్జయేత్ ।

ఓం నమస్సోమాయచ....., శివరాయచ ।

అపోహిష్ఠా.......జనయథాచనః॥

శ్లో॥ గంగాది పుణ్యతీర్థేభ్యోమయానీతేన వారిణా।

స్వర్ణ పాత్ర స్థితేనాద్య స్నాన మంగీకురు ప్రభో॥

శ్రీ ....నమః శుద్ధోదక స్నానం పరికల్పయామి

8. ఓం జ్యేష్ఠాయ నమః ।తంయజ్ఞం........ ఋషయశ్చయే॥



శ్లో॥ స్వర్ణాంచల సమాయుక్తం వస్త్రయు గ్మం తటి ప్రభం॥
మయార్పితం గృహాణేదం రమ్యం హరిహరాత్మజ॥

శ్రీ...........వస్త్రయుగ్మం పరికల్పయామి

9. శ్రేష్ఠాయనమః । తస్మాద్యజ్ఞా.............గ్రామాశ్చయే॥

శ్లో॥ సువర్ణ తంతు సంభూతం యజ్ఞసూత్రం మయార్పితమ్॥
అంగీకురుష్వ దేవేశ గురో! మంత్ర పవిత్రితమ్॥

శ్రీ................నమః యజ్ఞోపవీతం పరికల్పయామి

రుద్రాయనమః ॥ ఆభరణాన్ సమర్పయామి

10. కాలాయనమః। తస్మాద్యజ్ఞా.........దజాయత॥

శ్లో॥ సుగంధ ద్రవ్య సంయుక్తం కర్పూరేణ సువాసితమ్॥
చందనం తే ప్రదాస్యేహ మంగీకురు విలేపనమ్॥

శ్రీ..........నమః శ్రీగంధం సమర్పయామి

కలవి కరణాయనమః। అక్షతాన్ సమర్పయామి

శ్లో॥ హరిద్రాచూర్ణ సంయుక్తాన్ కుంకుమేన సమన్వితాన్ ।
మయార్పితా నక్షతాంశ్చ గృహ్ణీష్వ ప్రమథధిప॥

11. బల వికరణాయనమః। బిల్వ దళానిసమర్పయామి

తస్మాదశ్వా.........అజావయః॥

శ్లో॥ బిల్వ పత్రైర్ద్రోణపుష్పైః కరవీరైః కుశాశయైః ॥
తుల స్యాకర్ణికారైశ్చ గురునాథ మిహార్చయే॥

శ్రీ.............నమః పత్ర పుష్పాణి సమర్పయామి

అథ అంగపూజ

గురవేనమః – పాదౌ పూజయామి

నాథాయ నమః – కటిం పూజయామి

ఈశ్వరాత్మజాయనమః – నాభిం పూజయామి

శాస్త్రేనమః – హృదయం పూజయామి



శూలచక్రధరాయనమః - బాహూన్ పూజయామి

లోకరక్షకాయనమః - కంఠం పూజయామి

పాయసాహార నిరతాయనమః - ముఖం పూజయామి

భక్తసంపత్ప్రదాయనమః - నాసికాం పూజయామి

త్రినేత్రాయ నమః - నేత్రాణి పూజయామి

అశ్వత్థశాఖా పత్రప్రియాయనమః - కర్ణౌ పూజయామి

మోహినీ సుతాయనమః - లలాటం పూజయామి

హరిహరాత్మజాయనమః - శిరఃపూజయామి

శ్రీ గురునాథాయ నమః - సర్వాణ్యంగాని పూజయామి

గురునాథాష్టోత్తర శతనామావళిః

ఓం మహాశాస్త్రే నమః

ఓం శిల్పశాస్త్రే నమః

ఓం లోకశాస్త్రే నమః

ఓం మహాబలాయ నమః

ఓం ధర్మశాస్త్రే నమః

ఓం వీరశాస్త్రే నమః

ఓం కాలశాస్త్రే నమః

ఓం మహౌజసే నమః

ఓం గజాధిపాయ నమః

ఓం అంగపతయే నమః 10

ఓం వ్యాఘ్రపతయే నమః

ఓం మహాద్యుతయే నమః

ఓం గణాధ్యక్షాయ నమః

ఓం మహాగుణగణాయ నమః ।

ఓం అగ్రగణ్యాయ నమః

ఓం ఓం నక్షత్రాధిపాయ నమః

ఓం చంద్రరూపాయ నమః

ఓం వలాహకాయ నమః

ఓం దూర్వాశ్యామాయ నమః

ఓం మహారూపాయనమః 20

ఓం ఋగ్వేద రూపాయ నమః

ఓం క్రూర దృష్టయే నమః

ఓం అనామయాయ నమః

ఓం త్రినేత్రాయ నమః

ఓం ఉత్పలాకారాయ నమః

ఓం కాలాంతకాయ నమః

ఓం నరాధిపాయ నమః

ఓం దక్షయజ్ఞ నాశకాయ నమః



ఓం కల్హారకుసుమ ప్రియాయ నమః
ఓం మదనాయ నమః 30
ఓం మాధవ సుతాయ నమః
ఓం మందార కుసుమ ప్రియాయ నమః
ఓం మదాలసాయ నమః
ఓం వీరశాస్త్రే నమః
ఓం మహాసర్పవిభూషణాయ నమః
ఓం మహాశూరాయ నమః
ఓం మహాధీరాయ నమః
ఓం మహాపాపవినాశకాయ నమః
ఓం అసిహస్తాయ నమః
ఓం శరధరాయ నమః 40
ఓం హాలాహలధర సుతాయ నమః
ఓం అగ్నినయనాయ నమః
ఓం అర్జవపతయే నమః
ఓం అనంగమదనాతురాయ నమః
ఓం దుష్టగ్రహాధిపాయ నమః
ఓం శాస్త్రే నమః
ఓం శిష్టరక్షాదీక్షకాయ నమః
ఓం రాజరాజార్చితాయ నమః
ఓం రాజశేఖరాయనమః
ఓం రాజసోత్తమాయ నమః 50
ఓం మంజులేశాయ నమః
ఓం వరరుచయే నమః
ఓం వరదాయ నమః
ఓం వాయువాహనాయ నమః
ఓం వజ్రాంగాయ నమః
ఓం విష్ణుపుత్రాయ నమః
ఓం ఖడ్గపాణయే నమః
ఓం బలోద్యతాయ నమః
ఓం త్రిలోకజ్ఞాయ నమః
ఓం అతి బలాయ నమః 60
ఓం కస్తూరీ తిలకాంచితాయ నమః
ఓం పుష్కరాయ నమః
ఓం పూర్ణధవళాయనమః
ఓం పూర్ణవేషాయ నమః
ఓం కృపాలయాయ నమః
ఓం పాశహస్తాయ నమః
ఓం భయాపహాయ నమః
ఓం ఓంకార రూపాయ నమః
ఓం పాపఘ్నాయ నమః
ఓం పాషండరుధిరాశనాయ నమః 70
ఓం పంచపాండవసంరక్షకాయ నమః
ఓం పరపాప వినాశకాయ నమః
ఓం పంచవక్త్రకుమారాయ నమః
ఓం పంచాక్షరపరాయణాయ నమః
ఓం పండితాయ నమః
ఓం శ్రీధరసుతాయ నమః
ఓం న్యాయాయ నమః
ఓం కవచినే నమః



ఓం కవీనామధిపతయే నమః
ఓం కాండయజుషే నమః 80
ఓం తర్పణప్రియాయ నమః
ఓం శ్యామరూపాయ నమః
ఓం నవ్యధాన్యప్రీతాయ నమః
ఓం సతాం సంతాపవినాశకాయ నమః
ఓం వ్యాఘ్రచర్మధరాయ నమః
ఓం శూలినే నమః
ఓం కృపాళవే నమః
ఓం వేణువాదనాయ నమః
ఓం కంబుకంఠాయ నమః
ఓం కిరీటాది విభూషితాయనమః 90
ఓం ధూర్జటయే నమః
ఓం వీర్యనిలయాయ నమః
ఓం వీరాయ నమః
ఓం వీరేంద్రవందితాయ నమః
ఓం విశ్వరూపాయ నమః
ఓం వీరపతయే నమః
ఓం వివిధార్థఫలప్రదాయ నమః
ఓం మహారూపాయ నమః
ఓం చతుర్బాహవే నమః
ఓం పరపాశ విమోచకాయ నమః100
ఓం నాగకుండలధరాయ నమః
ఓం రత్నకిరీటాయ నమః
ఓం జటాధరాయ నమః
ఓం నాగాలంకార సంయుక్తాయ నమః
ఓం నానారత్న విభూషిత దేహాయ నమః
ఓం పూర్ణాంబాసమేతాయ నమః
ఓం పుష్కలాంబాసమేతాయ నమః
ఓం హరిహరపుత్రాయ నమః
అంకమాంబా సమేత గురునాథస్వామినే నమః నానావిధ పరిమళపత్ర పుష్పాక్షతాన్ సమర్పయామి.

శివాష్టోత్తర శత నామములు

ఓం శివాయ నమః
ఓం మహేశ్వరాయ నమః
ఓం శంభవే నమః
ఓం పినాకినే నమః
ఓం శశి శేఖరాయ నమః
ఓం వామదేవాయ నమః
ఓం విరూపాక్షాయ నమః
ఓం కపర్దినే నమః
ఓం నీలలోహితాయ నమః
ఓం శంకరాయ నమః
ఓం శూలపాణయే నమః
ఓం ఖట్వాంగినే నమః
ఓం విష్ణువల్లభాయ నమః
ఓం శిపివిష్టాయ నమః



ఓం అంబికా నాథాయ నమః
ఓం శ్రీ కంఠాయ నమః
ఓం భక్తవత్సలాయ నమః
ఓం భవాయ నమః
ఓం శర్వాయ నమః
ఓం త్రిలోకేశాయ నమః
ఓం శితి కంఠాయ నమః
ఓం శివా ప్రియాయ నమః
ఓం ఉగ్రాయ నమః
ఓం కపర్దినే నమః
ఓం కామారయే నమః
ఓం అంధకాసుర సూదనాయ నమః
ఓం గంగాధరాయ నమః
ఓం లలాటాక్షాయ నమః
ఓం కాలకాలాయ నమః
ఓం కృపానిధయే నమః
ఓం భీమాయ నమః
ఓం పరశు హస్తాయ నమః
ఓం మృగపాణయే నమః
ఓం జటాధరాయ నమః
ఓం కైలాస వాసినే నమః
ఓం కవచినే నమః
ఓం కఠోరాయ నమః
ఓం త్రిపురాంత కాయ నమః
ఓం వృషాం కాయ నమః
ఓం వృషభారూఢాయ నమః
ఓం భస్మోద్ధూళిత విగ్రహాయ నమః
ఓం సామ ప్రియాయ నమః

ఓం సర్వమయాయ నమః
ఓం త్రయీమూర్తయే నమః
ఓం అనీశ్వరాయ నమః
ఓం సర్వజ్ఞాయ నమః
ఓం పరమాత్మనే నమః
ఓం సోమసూర్యాగ్నిలోచనాయ నమః
ఓం హవిషే నమః
ఓం యజ్ఞమయాయ నమః
ఓం సోమాయ నమః
ఓం పంచవక్త్రాయ నమః
ఓం సదాశివాయ నమః
ఓం విశ్వేశ్వరాయ నమః
ఓం వీరభద్రాయ నమః
ఓం గణనాథాయ నమః
ఓం ప్రజాపతయే నమః
ఓం హిరణ్య రేతసే నమః
ఓం దుర్ధర్షాయ నమః
ఓం గిరీశాయ నమః
ఓం అనఘాయ నమః
ఓం భుజంగ భూషణాయ నమః
ఓం భర్గాయ నమః
ఓం గిరిధన్వినే నమః
ఓం గిరిప్రియాయ నమః
ఓం కృత్తివాససే నమః
ఓం పురారాతయే నమః
ఓం భగవతే నమః
ఓం ప్రమథాధి పాయ నమః
ఓం మృత్యుం జయాయ నమః



ఓం సూక్ష్మతనవే నమః
ఓం జగద్గురవే నమః
ఓం వ్యోమకేశాయ నమః
ఓం మహాసేన జనకాయ నమః
ఓం చారువిక్రమాయ నమః
ఓం రుద్రాయ నమః
ఓం భూతపతయే నమః
ఓం స్థాణవే నమః
ఓం అహిర్బుధ్న్యాయ నమః
ఓం దిగంబరాయ నమః
ఓం అష్టమూర్తయే నమః
ఓం అనేకాత్మనే నమః
ఓం సాత్వికాయ నమః
ఓం శుద్ధవిగ్రహాయ నమః
ఓం శాశ్వతాయ నమః
ఓం ఖండ పరశవే నమః
ఓం అజాయ నమః
ఓం పాశవిమోచకాయ నమః
ఓం సాంబాయ నమః
ఓం మృడాయ నమః
ఓం పశుపతయే నమః
ఓం దేవాయ నమః
ఓం మహాదెవాయ నమః
ఓం అవ్యయాయ నమః
ఓం స్వామినే నమః
ఓం హరయే నమః
ఓం పూషదంతభిదే నమః
ఓం అవ్యగ్రాయ నమః
ఓం దక్షాధ్వర హరాయ నమః
ఓం హరాయ నమః
ఓం భగనేత్రభిదే నమః
ఓం అవ్యక్తాయ నమః
ఓం సహస్రాక్షాయ నమః
ఓం సహస్ర పదేనమః
ఓం అపవర్గ ప్రదాయ నమః
ఓం అనంతాయ నమః
ఓం తారకాయ నమః
ఓం పరమేశ్వరాయ నమః

12. ఓం బలాయనమః

ఓం యత్పురుషం......ఉచ్యేతే॥

శ్లో॥ దశాంగం గుగ్గులోపేతం సుగంధద్రవ్యసంయుతమ్॥
గురునాథ ప్రదాస్యామి ధూపమంగీకురు ప్రభో! ॥

శ్రీ......నమఃధూప మాఘ్రాపయామి

13. బల ప్రమథనాయనమః

ఓం బ్రాహ్మణోస్య....... అజాయత॥



శ్లో॥ పంచవర్తి సమాయుక్తాం గోఘృతేన సమన్వితాం।
దీపపక్తిం ప్రదాస్యామి శంనోభవ హరాత్మజ॥

శ్రీ...............స్వామినే నమః ఘృతవర్తి దీపాన్దర్శయామి

14. ఓం సర్వభూత దమనాయనమః ।

ఓం చంద్రమా...........రజాయత॥

శ్లో॥ సుపక్వం పాయసం స్వాదు వ్యంజనా పూపసంయుతమ్ ॥
గురునాథార్పయామీదం భుజ్యతాం వరదోస్తుమే॥

శ్రీ...........నమః మహానైవేద్యం సమర్పయామి

15. ఓం మనోన్మనాయ నమః ॥

ఓం నాభ్యాఆసీ ....లోకాగ్ం అకల్పయన్ ॥

శ్లో॥ నావల్లీదళై శ్వేతవర్ణైః పూగీఫలాన్వితమ్ ।
ముక్తాచూర్ణలవంగైశ్చ యుక్తం తాంబూల మర్పయే॥

ఓంశ్రీ................నమః తాంబూలమ్ సమర్పయామి

16. ఓం అఘోరేభ్యో............రూపేభ్యః ।

ఓం వేదాహమేతం............యదాస్తే॥

శ్లో॥ అనేక వర్తి సంయుక్తం గోఘృతాక్తం సుమంగళమ్॥
నీరాజనం దర్శయామి గురు కర్పూర సంయుతమ్॥

...........నమః కర్పూర నీరాజనం దర్శయామి

ఓం తత్పురుషాయ...............ప్రచోదయాత్

ఓం ధాతా పురస్తాత్ ....విద్యుతే॥

ఓం సహస్ర శీర్షం దేవం............పరమ స్స్వరాట్ ॥

ఓం రాజాధిరాజాయ...............ప్రచోదయాత్ ।

ఓం సద్యోజాతం............ అస్తు సదాశివోమ్॥

ఓం లక్ష్మీం క్షీర..........................ప్రచోదయాత్॥

శ్రీ................నమః స్వర్ణమంత్రపుష్పం సమర్పయామి







శ్లో॥ పూజాసాద్గుణ్య సిద్ధ్యర్థం స్వర్ణ పుష్ప సమన్వితామ్।
దక్షిణాంతే ప్రదాస్యామి భక్తైశ్వర్య ప్రదాయక॥

శ్లో॥ ప్రదక్షిణ త్రయంకృత్వాప్రణమామి ముహుర్ముహుః ॥
ఆపన్నివారణం కృత్వా సర్వ సంపత్ప్రదోభవ॥

శ్రీ...............నమః ప్రార్ధన నమస్కారాన్ సమర్పయామి

అథార్ఘ్య మంత్రః

శ్లో॥ మార్గశీర్షే ధనుర్యుక్తేపూర్ణిమా
గురువాసరే। ఆర్ద్రాయాం భక్త
రక్షార్థం జాతో హరిహరాత్మజః॥
శ్రీగురునాథ స్వామినేనమః పునరర్ఘ్యం
సమర్పయామి। ఇతి ద్వాదశార్ఘ్యాణి దద్యాత్।

తతః ప్రార్థనా

శ్లో॥ శ్రద్ధాంమేధాం యశః ప్రజ్ఞాం
విద్యాం బుద్ధిం శ్రియం బలమ్।
ఆయుష్యం తేజ ఆరోగ్యం
గురునాథ ప్రదేహిమే॥

శ్లో॥ యస్యస్మృత్యాచ..........హరాత్మజ॥
యత్పూజితం ....తదస్తుతే॥
అనయాధ్యానావాహనాది సద్యోజాత
పురుషసూక్త విధాన షోడశోపచార పూజయా
పాయస నివేదనేనచ భగవాన్
సర్వాత్మకః శ్రీగురునాథదేవ
స్సుప్రీణాతు। ఏతత్ఫలం పరమేశ్వ
రార్పణమస్తు। తీర్థ ప్రసాదం గృహీత్వా ॥



కథా(శవణం కుర్యాత్

గురునాథ కథా ప్రారంభః

శ్లో॥ సూతసర్వ రహస్యజ్ఞ మహో పురుష
రూపయోః । శివకేశవయోః పుత్రః
కథం జాతో మహామునే ॥
కీదృశం తత్స్వరూపంవా నామధేయం
చ కీదృశమ్॥ తస్య పూజా విధానం చ
తచ్చరిత్రంచ కీదృశమ్॥
అతి చిత్ర మివాభాతి బ్రూహి సర్వం సవిస్తరమ్।

నైమిశారణ్యములో జరుగుచున్న సత్రయాగ సందర్శనార్థమై వచ్చిన సూత మహర్షికి ప్రణామములు సమర్పించిన ఋషులు హే! సూత మహర్షే! పురుషోత్తములైన శివ కేశవులకు పుత్రుడు జన్మించి నాడటగదా! ఆ బాలుని స్వరూపము, పేరు పూజావిధి సవిస్తరముగా చెప్పమని ప్రార్థించిరి.

సూత ఉవాచ

శ్లో॥ వక్ష్యేతచ్చరితం సర్వం శృణధ్వం శౌనకాదయః।
కేశవే శ్వర సంబంధి పావనం సర్వ దేహినామ్॥

ఋషుల ప్రార్థననాలకించిన సూతమహర్షి శివకేశవులకు సంబంధించిన ఈ పవిత్రచరిత్ర చెప్పుచుంటిని ఓమునులారా! వినుడు.

శ్లో॥ పురాదేవాసురా స్సర్వే సమవేతా స్సరీహస్రశః।
అమృతోత్పాద నార్థాయ ప్రయత్నం చక్రురోజసా॥
మందరాద్రిం సముత్పాట్య కృత్వా మంథానమద్భుతమ్।
రజ్జుం కృత్వా వాసుకించ మమంథుః క్షీర వారిధిమ్॥

పూర్వము దేవాసురులు అందరూకూడి అమృతోత్పాదన చేయవలెనని సంకల్పించినవారై పాల సముద్రములో మందర పర్వతమును కవ్వ ముగా,



వాసుకియనెడి సర్పరాజును త్రాడుగా చేసి, చిలికిరి. కొంతసేపటికి మందర పర్వతము బరువు వలన పాల సముద్రములో మునుగుచుండగా శ్రీహరి కూర్మరూపము ధరించి పర్వతము మునగ కుండా తన వీపుపై నిలిపెను. పిమ్మట దేవాసురులు మరల క్షీరసాగరమును చిలుకగా హాలాహలము పుట్టెను. అట్టి లోక కంటకమైన హాలాహలమును శంకరుడు మ్రింగి గళసీమ యందు నిలిపెను.

ఆపైన ఐరావతము, పారిజాతము, ఉచ్చైశ్రవమను గుఱ్ఱములు, లక్ష్మీదేవి, కామధేనువు, కౌస్తుభమణి, అప్సరస స్త్రీలు ఉద్భవించిరి. వాటిని శ్రీమన్నారాయణుడు, దేవేంద్రుడు స్వీకరించిరి.

ఆపిమ్మట అమృతము ఆవిర్భవించెను. వెనువెంటనే బలశాలురగు రాక్షసులు దానిని గ్రహించిపోవ, వారికంటే బలవంతులగు దైత్యులు అమృత భాండమునపహరించిరి. ఇటుల అమృతము దైత్యుల పాలు అగుట గ్రహించిదేవతలు జగన్నాటక సూత్రధారియగు శ్రీమహావిష్ణువును ప్రార్థింప శ్రీహరి

శ్లో॥ మోహినీ రూప మాస్థాయ రూపయౌవన భాస్వరమ్।
కటాక్షైరసురాన్ పశ్యన్ తేషామగ్రేశనైర్యయౌ॥

అతిలోక సౌందర్యరూప వతియగు మోహినీ రూపము ధరించి, తన కడగంటి చూపులతో రాక్షసులను ఆకర్షించుచూ వారి సమీపమునకేగెను.

ఆమె సౌందర్యమునకు మోహితులైన రాక్షసులు ఆమెతో సంభాషింపగోరిన వారై ఇట్లనిరి. ఓ స్త్రీరత్నమా! మాకు అమృత విషయముగా కలహము సంభవించినది. మేము, దేవతలు సమానముగా శ్రమపడి అమృతమును ఉత్పాదన చేసితిమి. నీవు మాయందు భేద బుద్ధి వహించక అందరకూ సమానముగా అమృతము పంచవలయునని కోరిరి.

ఇట్లు శ్రీహరి మాయచే దానవులు ఆకర్షింపబడిన వారై మోహినీ రూపుడగు శ్రీహరిని ఆశ్రయించగా, ఆమె చిరునగవుతో ఇట్లనియె!



ఓ దేవ దానవులారా! మీరందరూ
వేరు వేరు వరుసలలో కూర్చొనుడు
నేను మీకు అమృతము పంచెదను

అని చెప్పగా దేవ దానవులు విడివిడిగా రెండు పంక్తులలో కూర్చొనిరి. ఆమోహిని రాక్షసులను తన చూపులతో నడకతోహొయలతో సమ్మోహితుల గావించి దేవతలకు మాత్రమే అమృతము నిచ్చెను. ఇది ఇట్లుండగా.

శ్లో॥ తాం జగన్మోహినీం ద్రష్టు మావిరాసీన్మహేశ్వరః।
తాము వాచ మయాసార్థం సంభోగః క్రియతాం శుభే॥

శ్రీహరిచే ధరించబడిన జగన్మోహినీ రూపమును వీక్షించుటకు ఈశ్వరుడావిర్భవించి చూచి, ఓ శుభాంగీ! నాతో క్రీడింపుమని కోరెను.

అప్పుడా మోహిని, శంకరా! నేను నారాయణుడను ఇప్పుడు మోహినీ రూపము ధరించితిని. నాతో రమించ వలయునని కుతూహలమేల కల్గెననెను అప్పుడా శంకరుడనెను.

ఓ జగన్మోహినీ! నేను పూర్వము సృష్టి జరుపుట కొరకు, ప్రకృతి, పార్వతి, కాలుడు, నారాయణుడు అనెడి నాలుగు శక్తులను పుట్టించితిని. నేను పురుషుడను పూర్వము శక్తి రూపుడవగు నీతో క్రీడించి బ్రహ్మదేవుని పుట్టించితిని. పూర్వము దారుకావనమందు మునులను మెహపెట్టుచూ ఈ రూపములో నీవుండి నాతో రమింపమని కోరితివి గదా! ఇది సమయముగాదు. ఇంకొక సందర్భమందు నీకోర్కె తీర్చెదనని నీకుమాట ఇచ్చితిని. కావున ఇప్పుడు ఆమాట ప్రకారము నాతో రమింపమని సిగ్గుతో ఉన్న మెహిని చేయి పట్టి మేరు ప్రాంత వనములందు క్రీడించగా ఆ శంకరుని తేజము సహించ జాలక మెహినికి స్వేదధారలు, నోటి నుండి ఫేనము లాలాజలము బహిర్గతమై గండకా అనెడినది. ఉద్భవించినది. ఆ నదియందే సాలగ్రామములు పుట్టుచున్నవి.

ఆ పిమ్మట కొంత కాలమునకు సద్యోగర్భము ధరించిన జగన్మోహిని



రావిచెట్ల వద్ద రావి ఆకులమీద, మూడు నేత్రములు గలవాడు, చతుర్భుజుడు, శివకేశవ తత్త్వముల గలవాడు, త్రిశూలఖడ్గ చక్రాది ఆయుధములు ధరించినట్టి, పదునారేండ్ల ప్రాయము గల్గినవాడు, గొప్పసౌందర్యము గల్గినట్టి, పరాక్రమోపేతుడగు గురునాథునికి

శ్లో॥ మార్గశీర్షే ధనుర్యుక్తే, పూర్ణిమా గురువాసరే।
ఆర్ద్రాయాం భక్తరక్షార్థం జాతో హరిహరాత్మజః॥

మార్గశిర పూర్ణిమ గురువారము ఆర్ద్రానక్షత్ర మందు భక్తజనులను రక్షించుటకు హరి హరాత్మజునకు మోహినీ దేవి జన్మనిచ్చెను.

అప్పుడా చంద్రశేఖరుడగు శంకరుడు, ఆ బాలునకు 12 నామముల నేర్పరచెను.

1. గురువు, 2. నాథుడు, 3. శాస్తా, 4. హరిహరాత్మజుడు, 5. శూలఖడ్గధరుడు, 6. లోకరక్షకుడు, 7. ఈశ్వరాత్మజుడు, 8. పాయసాహార నిరతుడు, 9. త్రినేత్రుడు, 10. మోహినీసుతుడు, 11. భక్త సంపత్ప్రదుడు, 12. అశ్వత్థశాఖా పత్రప్రియుడు, అనెడి ద్వాదశ నామములతో నీవు విఖ్యాతి నొంద గలవు అని ఆశీర్వదించెను.

అప్పుడా గురునాథుడు తల్లికి నమస్కరించి నేనేమి చేయవలెనో ఆజ్ఞ ఇమ్మనగా, అప్పుడా తల్లి కుమారా! పుత్ర పౌత్ర ధన ధాన్య సంపత్తిగోరి యేద్విజులు నిన్ను పాయస, అపూప భక్ష్యాలతో అర్చించి సేవింతురో వార్కి నీవు రక్షకుడవై అనుగ్రహించుమని చెప్పి ప్రేమతో అమృతము నొసంగెను.

అప్పుడా గురునాథుడు తండ్రికి నమస్కరించి, తండ్రీ, నా నివాసమెక్కడ? నేనేమి చేయవలయును? ఆజ్ఞ ఇమ్మని ప్రార్థింపగా శంకరుడిట్లనెను.

శ్లో॥ కైలాసే నివసన్ పుత్ర ప్రమథానాం ప్రభుర్భవ।
లోక సంరక్షణాయత్త్వో విహరస్వ జగత్రయే॥
త్వాం పూజయంతి యే భక్త్యా మనుజా జగతీతలే।
ఆయుశ్శ్రియం యశః పుత్రాన్ దేహి తేభ్యో నిరంతరమ్॥







కుమారా!నీవు నావద్ద కైలాసమందే నివసించుచూ. ప్రమథగణముల కధిపతివై జగత్రయములను రక్షించుచూ విహరింపుము యే భక్తులు నిన్ను పూజింతురో వారికి, ఆయుస్సు, కీర్తి, ధనము, సంతానములనిచ్చి రక్షింపుము అని పలికి, శంకరుడు, మోహినీఅంతర్ధాన మందిరి.

పిమ్మటచతుర్ముఖ బ్రహ్మ అచ్చటకు వచ్చి దక్ష, భృగు, బృహస్పతి, ఇంద్రాది దిక్పాలకులు చూచుచుండగా గురునాథుని పూజించి ఆ దేవతా ప్రముఖులతో ఇట్లనియె!

ఓ దేవతలారా! శివకేశవుల తేజస్సుతో ఈ గురునాథుడావిర్భవించెను. కావున లోక రక్షకుడైన ఈ స్వామిని పూజించి తరింపుడని ప్రబోధించెను.

పిమ్మట దక్షాది ప్రజాపతులు, ఇంద్రాది దిక్పాలకులు, మరుద్దేవతలు, సిద్ధులు, సాధ్యులు, పితృదేవతలు గూడా ఆగురునాథుని సేవించిరి. అప్పుడు దేవదుందుభులు మ్రోగినవి. అప్సరసలు నృత్య గానములు ఒనరొంచిరి. ఇటుల బ్రహ్మాదులు వెళ్ళగానే గురునాథుడు కైలాసమున కేగి ప్రమథాధిపుడై ఉండెనని సూత మహర్షి చెప్పగా శౌనకాదు లిట్లడిగిరి. ఓ సూతమహర్షే! ఆ గురునాథుని పూజావిధిని తెలుపమనికోరగా సూత మహర్షి ఈ విధముగా తెలిపెను.

ఓఋషులారా! నేను పూర్వము అగస్త్యుని వలన స్వామి పూజా విధిని వింటిని. దానిని చెప్పెదను వినుడు!

పూర్వము ఒకనాడు శిష్యసమేతముగా నున్న అగస్త్య మహర్షిని భార్య అయిన లోపాముద్రాదేవి లోకహితార్థముగా, స్వామీ! యే దేవుని అనుగ్రహము వలన పూజించిన వార్కి సంపదల అభివృద్ధి, ఆపదల నివారణ జరుగునో తెలుపుమని కోరగా లోపాముద్రతో అగస్త్యుడిట్లనెను.

శ్లో॥ అస్తిశాస్త్రప్రియేసాక్షా ద్విష్ణు శంకరయోస్సుతః।
మోహిన్యాం శంకరాజ్జాతః కుత్రచిత్కారణాత్పురా॥
తస్యోపాసనయా శీఘ్రం వృద్ధిర్భవతి సంపదః॥
కింలుప్యతే ప్రియే సాక్షా త్ప్రీతే హరిహరాత్మజే॥



దేవీ! సాక్షాత్తు శివకేశవుల పుత్రుడు మోహినీ సుతుడగు శాస్తా అనెడి గురునాథుడు కలడు. ఆయనను ఉపాసించిన వార్కి సంపదలు అభివృద్ధి చెంది, సకల శ్రేయస్సులు కల్గును. హరిహరాత్మజుడగు గుర నాథుడు ప్రీతి చెందగా ఏ లోపములులేని సుఖ జీవనము కల్గును.

ఆయు పాసనవిధి ఎట్టిదనిన

శ్లో॥ మార్గశీర్షే పూర్ణిమాయాం శాస్తారం పూజయేత్సుధీః ।
ఆర్ద్రాయాం వా ప్రియత మే వాసరేవా బృహస్పతేః॥

శ్లో॥ మౌఢ్యాది దోషరహితేష్వన్య మాసదినాదిషు।
ప్రశస్తే ష్వపివాకుర్యాత్సపర్యాం విధినా గురోః॥

ఈ పొంగలి వ్రతమును మార్గశీర్ష పౌర్ణమి నాడు చేయవలెను. లేదా మౌఢ్యాది దోషములు లేని మాసములలో ఆర్ద్రానక్షత్ర మందు గానీ గురువారముగానీ ఈ వ్రతమాచరించవచ్చును. శుభకార్యములందు నక్షత్రవారాదులతో నిమిత్తము లేకుండా గూడా చేయవచ్చును.

ఉదయంవే స్నానసంధ్యాదులనాచరించి గర్భగృహంలో ఈశాన్యభాగమందు సున్నము పూసిన గోడకు ముందు భాగములో మంటపము నేర్పరిచి అరటి, మామిడి, రావిఆకులతో అలంకరించి సద్బ్రాహ్మణులను బంధువులను పిలుచుకొనిన వాడై ఆమంటపమునందు ఆవునేతితో అఖండ దీపమును వెలిగించవలెను. ఆదీపము మరునాడు ఉదయము వరకు వెలుగుచుండవలెను.

శ్లో॥ యావత్ప్రాతః పరేద్యుస్తం దీపయేద్భక్తి పూర్వకం।
తతశ్చరు మలంకృత్య హవిషశ్చందనాదిభిః॥
గోక్షీరాణి సమానీయప్రార్థయే ద్దేవ మాదరాత్।
క్షీరార్ణవ సముద్భూతే కామధేనో మునిప్రియే॥
హవ్యం ప్రదాతుం గురవే దేహిక్షీరాణి కామదే॥

పిమ్మట పాయసపాత్రను పసుపు, గంధ, కుంకుమలతో అలంకరించి



రావిఆకునుగాని, రావిమండగాని అవాయిన భండమునకు పై భాగములో కంకణముగా కట్టి గోవును ఈ క్రింది విధంగా ప్రార్థించి తెచ్చిన ఆవుపాలను ఆ పాత్రలో పోయవలెను.

గోప్రార్థన

పాలసముద్రములో ఆవిర్భవించిన ఓ కామ
ధేనువా! నీవు వశిష్ఠాది మునులకు ప్రీతి
పాత్రమైన దానవు గదా! గురునాథునికి
పాయస సమర్పణ చేయుటకు క్షీరము
లనిమ్ము!అని ప్రార్థించి పాలను తేవలెను.

శ్లో॥ ఏవం సంప్రార్థ్య గోక్షీరైః పూరయేద్ధవిషశ్చరుమ్ ।
గృహమధ్యే సమేదేశే ధ్యాయన్నగ్నిం ప్రదీపయేత్॥

శ్లో॥ హుతాశన ప్రాగుచ్ఛిక్త పయః పూర్ణాచ రోస్త్వయా।
గురునాథస్యాద్య హవ్యం పచ్యతాం నవతండులైః॥
ఏవం ధ్యాత్వా చరుం తస్మిన్నగ్నౌ విన్యస్య దీపితే।
క్షీరాణ్యుత్తాస్య శనకైః తండులాన్ప్రక్షిపేచ్చరౌ॥

ఇంటి మధ్యలో సమతలముగా ఉన్న ప్రదేశమందు కట్టెల పొయ్యి నేర్పరిచి అగ్నిని ఈ విధముగా ప్రార్థించవలెను.

ఓఅగ్ని హోతృడా! పాలు పొంగిన పిదప క్రొత్త బియ్యమును పాలలో వేసెదము నీవు గురునాథుని నిమిత్తము చక్కని పాయసమును చేసి ఇవ్వవలెను అని ప్రార్థించి పాయసమును వండవలెను.

శ్లో॥ ఏకత్రి పంచాన్యతమ ప్రస్థపూరిత తండులాన్।
విన్యసేతీక్ష కలశే యజమాన పురస్సరమ్॥
పునస్తండుల సంపూర్ణాన్ ప్రక్షిపేద్వాశాంజలీన్।
తద్ధవిః సిద్ధవత్కృత్య సపర్యా మారభే ద్గురోః॥

1శేరుగానీ, 3శేర్లుగానీ, 5శేర్లుగానీ బియ్యమును తమతమ వంశాచార ప్రకారముగా కడిగి సిద్ధముగా ఉంచుకుని పాలు పొంగునంత వరకు



రుద్రపారాయణము చేసి పాలు పొంగిన పిదప ఆ బియ్యములో మూడుమూడు దోసిళ్ళు చొప్పున యజమానుడు, పత్ని, జ్ఞాతులు అందరూ హవిష్పాత్రలో మెల్లగా ఉంచి పాయసము వండవలెను.

మొత్తం మీద 12 దోసిళ్ళకు తగ్గకుండా బియ్యమును పాలలో వేయవలెను(4కె.జి)

ఈరకముగా పాయసమును సిద్ధపరచుకొని పిమ్మట యథావిధిగా శ్రీగురునాథ స్వామికి పూజచేయవలెను.

శ్లో॥ అశ్వత్థశాఖాం పత్రం వా పీఠే విన్యస్య భక్తితః ।
ప్రతిమాంగురు నాథస్య పత్రే తస్మిన్ నివేశయేత్ ॥

శ్లో॥ హరిద్రయా వా ప్రతిమాం రచయేచ్చందనేన వా।
త్రిశూలం దక్షిణేతస్య వామేఖడ్గంచ విన్యసేత్॥

పిమ్మట అఖండ దీపమును పెట్టిన మంటపమందు రావి ఆకును ఉంచి దానిపై గురునాథ ప్రతిమను, శూలమును, చక్రముగానీ ఖడ్గముగానీ ఉంచి ఆవాహన చేయవలెను. స్వర్ణ ప్రతిమ శ్రేష్ఠము. లేనిచో పసుపుతో గానీ, గంధపుపొడితో గానీ బొమ్మగా గీచి, (శూల, చక్ర, ఖడ్గములతో సహా)ప్రాణప్రతిష్ఠ చేసి కల్పోక్త విధానముగా పూజ చేసి,

శ్లో॥ పాత్రాణి ద్వాదశాస్తీర్య మంటపస్య సమీపతః॥
కదుష్ణం తద్ధవిః తేషు వాగ్యతః పరివేషయేత్॥

శ్లో॥ సశర్కారా పూపదధి గోఘృత వ్యంజనం హవిః।
నివేదయేన్మంత్ర పూర్వం గురునాథాయ భక్తితః॥

మంటప సమీపమున 12 రావి ఆకులను ఉంచి ఉపస్తరణ చేసి ఆపాయసమును 12 ఆకులలో ఉంచి, అపూపములు గుమ్మడికాయ కూర, పెరుగు అచ్చట ఉంచి నివేదన చేయవలెను.

పిమ్మట మంత్రపుష్ప, ప్రదక్షిణలు చేసి ద్వాదశార్ఘ్యములను సమర్పించి పూజ పూర్తిచేసిఒక బ్రాహ్మణునకు 12 అపూపములను వాయనమిచ్చి బ్రాహ్మణులకు ఆయా ప్రసాదములతో భోజనము పెట్టి పిమ్మట యజమాని భుజించవలెను. సాయంత్రము మరల ప్రదోషకాల పూజ చేసి, మరునాడు







ఉదయము పునఃపూజచేసి ఉద్వాసన చెప్పవలెను.

శ్లో॥ పూజైవం గురునాథస్య క్రియతే యైర్యథావిధి॥
తేషాం ప్రియతమే శీఘ్రం భవంత్య ఖిల సంపదః ॥

ఈ విధంగా గురునాథ వ్రతమును ఏ భక్తులు ఆచరింతురో వార్కి సకల సంపదలు శీఘ్రమే కల్గునని అగస్త్య మహర్షి లోపాముద్రకు చెప్పెనని సూత మహర్షి శౌనకాదులకు చెప్పెను.

ఈవిధముగా ప్రతి మార్గశిర మాసమందునూ 12 సంవత్సరములు చేసి పిమ్మట ఉద్యాపన చేయవలెను. లేదా 3సంవత్సరములైనా వ్రతములు చేసి ఉద్యాపన చేయవచ్చును.

ఉద్యాపన(మహోత్సవ) విధిః

శ్లో॥ అథోత్సవ విధింవక్ష్యే మహాసామ్రాజ్య దాయకమ్।
మార్గశీర్షే శుక్లపక్షే త్రయోదశ్యాం సమారభేత్॥
చంద్రోపరాగమౌఢ్యాది రహితాయాం శుభాననే।
విప్రానాహూయ పుణ్యాహం వాచయిత్వాఽథమంటపే॥
కుర్యాదఖండ దీపంచ మాతృకా పూజనం తతః।
రజిత ప్రతిమాం శాస్తుః మంటపేసాయుధం న్యసేత్॥
నవగ్రహారాధనంచ ప్రియే కుర్యాద్యథావిధి।
బ్రాహ్మణాన్వర యేత్పశ్చాత్ ద్వాదశ బ్రహ్మవాదినః ॥
జపార్థం రుద్రసూక్తానాం ఏకాదశ వినిర్దిశేత్
అంతః ప్రవిష్ట ఇత్యేతన్మంత్ర మేకేన జాపయేత్
మంత్రంతు ద్వాదశశతం జపేన్మౌనీ దినేదినే ।
ఏవమేవ చతుర్దశ్యాం కుర్యాత్పూజాంయథావిధి॥
ప్రాతఃకాలే పూర్ణిమాయాః స్థాపయిత్వా హుతాశనం।
అంతః ప్రవిష్ట ఇత్యే తన్మంత్రేణాష్టోత్తరం శతమ్।
ఆజ్యమశ్వత్థ సమిధః పాయసం జుహుయాత్ సమమ్॥
తతః పూర్ణాహుతిం హుత్వా హోమశేషం



సమాపయేత్।

ద్వాదశ బ్రాహ్మణాన్ సమ్య క్పూజయే ద్దక్షిణాదిభిః।
కుర్యాత్పరేద్యురుషసి ప్రతి మోద్వాస నాదికమ్॥
ఇత్థమారాధనం శాస్తుః మహా సామ్రాజ్యదాయకమ్॥

ఉద్యాపన విధిని చెప్పుచున్నాను వినుడు.

మార్గశిర శుద్ధ త్రయోదశి ప్రారంభించి 3రోజులు చేయవలసినది. ఆ రోజులలో గ్రహణములుగానీ, మౌఢ్యములు గానీ ఉండకూడదు. 12 మంది బ్రాహ్మణులను ఋత్విక్కులుగా పిలచి, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచన మాతృకాపూజనము చేసి అఖండ దీపస్థాపన చేసి, 11మంది బ్రాహ్మణులతో రుద్రైకాదశిని చేయించవలెను 1 ఋత్విక్కుతో అంతః ప్రవిష్ట అను మంత్ర ద్వయమును 12వందల సార్లు పారాయణ చేయించవలెను. వెండి గురునాథ ప్రతిమ చేయించి, ఆయుధములతో సహాపంచామృతముతో శోధించి నవగ్రహ దిక్పాలకాదుల నావాహన చేసి చివరగా ప్రతిమ యందు గురునాథునావాహన చేసి, ప్రాణప్రతిష్ఠ, షోడశోపచార పూజకావించి పాయసాపూపములను నివేదన చేసి ద్వాదశార్ఘ్యములనీయవలెను. కర్త కూడా ఈ మూడు రోజులలో రోజుకు 1200 సంఖ్యగా అంతః ప్రవిష్ట అను మంత్ర జపము చేయవలెను. ప్రదోషకాల పూజకూడా చేయవలెను. చతుర్దశినాడు గూడా ఈ విధముగానే అనుష్ఠానములు, రుద్రైకాదశిని, పూజా నివేదనలు చేయవలెను.

మూడవరోజున ప్రాతఃకాలపూజా, ద్వాదశశత మంత్రజపము చేసిన పిమ్మట స్వసూత్రోక్త విధిగా అగ్ని ప్రతిష్ఠాపన చేసి, పాయస, గోఘృత, అశ్వత్థసమిధలతో 108 చొప్పున హోమము చేయవలెను.

మూలమంత్రము:- అంతః ప్రవిష్ట అనుమంత్రమే. తదుపరి నవగ్రహ దిక్పాలకాదులకు సకృత్సకృత్‌గా హోమము పూర్ణాహూతి అగ్నిప్రదక్షిణము గావించి, బ్రాహ్మణ సమారాధన చేయవలెను. ఋత్విక్కులకు భూరిదక్షిణల నీయవలెను.

ఆసాయంత్రము ప్రదోష పూజసలిపి మరునాడు ఉదయము అనగా



పాడ్యమి నాడు పునఃపూజా మంటపోద్వాసన చేయవలెను. ఈ విధముగా స్వామిని ఆరాధించిన వారు మహాసామ్రాజ్యమును పొందగలరు. ప్రతి సంవత్సరము ఈరీతిగా ఆచరించినచో కుబేర సమాన ధన సంపత్తి గలవారగుదురు.

శ్లో॥ పురుషైరథవా స్త్రీభిశ్శ్రద్ధయా విధినా కృతా।
ఉపాస్తి ర్గురునాథస్య సత్యమాశు ఫలప్రదా॥

శ్లో॥ హరిహర సుతపూజనం ద్విజన్మా
యది కురుతే కలశోద్భవోక్త రీత్యా॥
జనన మపి విచిత్ర మప్యశృణ్వన్ సుత
ధనధాన్య సమృద్ధి మేతి శీఘ్రమ్॥

పురుషులుగానీ, స్త్రీలు గానీ శ్రద్ధాభక్తులతో ఈ గురునాథవ్రత మాచరించిరేని వెంటనే సకల శుభ సంపత్తులు కలుగ గలవు.

ఏద్విజులు గురునాథుని విచిత్రజన్మ వృత్తాంతమును విని, అగస్త్య ప్రోక్తమైన విధిగా హరిహర పుత్రుని ఆరాధించెదరో వారు వెంటనే సత్సంతాన సౌభాగ్య సకల ఫలావాప్తుల నొందగలరు.

శ్లో॥ సర్వేపి యూయం తత్పూజాం నైమిశారణ్య వాసినః
కురుధ్వం శ్రద్ధయా కుంభ సంభవోక్త విధి క్రమాత్॥

కావున ఓ శౌనకాదులారా! నైమిశారణ్య వాసులగు మీరందరూ అగస్త్యోక్త ప్రకారముగా శ్రీగురునాథుని ఆరాధించి తరించుడని సూతమహర్షి శౌనకాదులకు శ్రీగురునాథ వ్రతమునుపదేశించెను.

ఇతిశ్రీకూర్మపురాణే జగన్మోహినీ ఈశ్వర పుత్ర చరిత్ర వర్ణనం నామ చతుష్షష్టితమోధ్యాయః సమాప్తః



శ్రీగురుచరణారవిందార్పణమస్తు

కామేశ్వరీ వ్రతకల్పః

శ్రీమాత్రేనమః

శ్రీమహా కామేశ్వర్యైనమః

ఈ కామేశ్వరీ వ్రతము తెలుగునాట చాలాచోట్ల శుభకార్యానంతరము కులదేవతా రూపముగా జరుపబడుచున్నది. దీనినే తెలుగులో "అక్కల ముత్తయిదువులు"అను పేరుతో ప్రసిద్ధిగా ఆచరించుచున్నారు.

ఈ వ్రతమునందు ముఖ్యాంశములుమూడు. ఒకటి శ్రీమహాకామేశ్వరిని ఆవాహన చేసి అర్చించుట. రెండవది ఎనమండుగురు ముత్తయిదువులను వివిధ రకములుగా అలంకరించి వారిని సామూహికముగా పూజించి వార్కి వడపప్పు చలిమిడి ఒసంగి నమస్కరించి వారి వద్ద నుండి ప్రసాద రూపముగా కించిత్కించిత్ చలిమిడి, వడపప్పు స్వీకరించుట యను సువాసినీ పూజావిధి. దీనినే "సువాసిన్యర్చన ప్రీతా శోభనా శుద్ధమానసా" అనెడి లలితా సహస్రనామ శ్లోకము చెప్పుచున్నది.

ఇక మూడవ ముఖ్య ఘట్టము ఇత్తడి పళ్ళెరములో పచ్చిపాలు పోసి ఒక బంగారపు గాజును అపూపమును(బూరె) ఆపాలలో ఉంచి చెరకు గడతో కామేశ్వరీపాటను గానము చేయుచూ పాలసముద్రమును చిలికి అమృతోత్పాదన చేసిన రీతిని పాట అయిన పిదప వారి వంశమునందున్న వారి కుటుంబములోని దంపతుల పేర్లను గూడా చెప్పి చివరకు ఆయమృతమును శిరముపై ప్రోక్షించుకొనుట.

పిమ్మట బ్రాహ్మణునకు, ముత్తయిదువులకు సమారాధన.

ఇట్టి మూడు ఘట్టములతో కూడి ఉన్న వ్రతము ఇది.

విధానము

ఒక పీటకు పసుపురాసి, కుంకుమ, బియ్యపుపిండితో అలంకరించి,



గర్భగృహములో తూర్పు, ఈశాన్య భాగములో ఉంచి, గోడకు 9x9అనగా 9 అంగుళములు చతురస్రముగా పసుపుతో అలికి దానిపై దక్షిణము నుండి ఉత్తరమునకు వచ్చునట్లుగా 7 కుంకుమ రేఖలు గీచి వాటి మధ్యలోనూపై భాగముననూ క్రింద భాగముననూ కుంకుమ బొట్లుపెట్టి పీటపై ఒక కలశము నేర్పరిచి బియ్యము పోసి దానిపై కలశస్థాపన చేయవలెను. కొందరు కలశము పెట్టకుండా పసుపుతో గౌరిని చేసి ఆ హరిద్రాబింబము నందే కామేశ్వరీ ఆవాహన, పూజ చేతురు. కానీ కలశస్థాపన చేసి హరిద్రాబింబముతో పూజ చేయుట శ్రేయస్కరము. ముందుగా యజమాన దంపతులు సంకల్పము చేసి, విఘ్నేశ్వర పూజచేసి, పిమ్మట పీఠపూజ కామేశ్వరీ ఆవాహన, ప్రాణప్రతిష్ఠ శ్రీసూక్తవిధానముతో పూజా, యథాశక్తి, అష్టోత్తరశత, సహస్రనామములతో అమ్మవార్కి పూజా, అవసర నివేదన, హారతి, మంత్రపుష్పములతోపూజ ముగించవలెను.

ఈలోపుగా 8 మంది సువాసినులకు వివిధ అలంకరణలతో పూజకు సిద్ధపరచవలెను.

పిమ్మట సువాసినులకు సామూహిక అర్చన జరిపి పళ్ళెరములో పచ్చిపాలు పోసి ఒక బంగారపు గాజును అప్పమును(బూరె)పళ్ళెరమందుంచి చెఱుకుగడతో కామేశ్వరీ పాట పాడుచూ త్రిప్పవలెను.

పాట అయిన పిదప స్వవంశస్థ దంపతుల పేర్లను చెప్పి ఆయమృతమును ప్రోక్షించుకొని ముత్తయిదువులకు వడపప్పు, చలిమిడి ఇచ్చి నమస్కరించి, వారి వద్ద ప్రసాదమును స్వీకరించి మహానైవేద్యము పెట్టి బ్రాహ్మణునకు సువాసినులకు ఆపోశన ఇచ్చి పిమ్మట యజమానులు బంధువులు భుజించవలెను.



పూజావిధిః

శ్లో॥ ఆగమార్థంతు దేవానాం గమనార్థంతు రక్షసామ్।
కురు ఘంటారవం తత్ర దేవతాహ్వాన లాంఛనమ్ ॥

ఇతి ఘంటానాదం కృత్వా।

పురాణాచమనం కృత్వా దీపాన్ ప్రజ్వాల్య॥

యశ్శివోనామ .... శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం శ్రీమాన్ ....గోత్రః.............నామధేయః, ధర్మపత్నీ సమేతోహం శ్రీమతః ....గోత్రస్య ....నామధేయస్య ధర్మపత్నీ సమేతస్య మమ సకుటుంబస్య ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధ్యర్థం, ధర్మార్థకామ మోక్ష చతుర్విధ పురుషార్థ సిద్ధ్యర్థంమమ కులదేవతా స్వరూప శ్రీఆదిలక్ష్మీ కామేశ్వరీ దేవతా ప్రసాదేన పుత్ర పౌత్ర ధనైశ్వర్య సిద్ధి ద్వారా సకల శుభ పరం పరా ప్రాప్త్యర్థం స్త్రీణాం దీర్ఘ సౌమంగల్య సిద్ధ్యర్థం, మమ గృహే సకలేష్ట కామనాసిద్ధ్యర్థం శ్రీ ఆదిలక్ష్మీ కామేశ్వరీ దేవతా ప్రీత్యర్థం, శ్రీసూక్త విధానేన యథాశక్తి ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే.

ఆదౌ నిర్విఘ్నతా సిద్ధ్యర్థం శ్రీమహాగణాధిపతి పూజాం కరిష్యే। కృత్వా తతః। పునస్సం కల్ప్య..........శ్రీఆదిలక్ష్మీ కామేశ్వరీదేవతా ప్రీత్యర్థం శ్రీసూక్త విధాన షోడశోపచార పూజాం కరిష్యే। తదంగ పీఠార్చనం కరిష్యే.

పీఠ మధ్యే ఆధార శక్త్యైనమః। కూర్మా యనమః। వరాహాయ నమః। అనంతాయ నమః। దిగ్గజేభ్యోనమః। ప్రాగ్ద్వారే ద్వార శ్రియైనమః। ధాత్రేనమః। విధాత్రేనమః।

